

**అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం**

వివరాలు 4 లో

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :227 సంపాదకులు: కలిచేటి వెంకయ్య మంగళవారం 14 జులై 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad

# ఫాస్ట్ ట్రాక్‌లో పోలవరం పనులు




- ఆగస్టు 14న అనకాపల్లికి గోదావరి జలాలు
- సెప్టెంబరు 1 తేదీన వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం
- రాష్ట్రవ్యాప్తంగా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు వేగంగా పూర్తి
- జలధార-జలహారతి పనులకు ప్రతీ జిల్లాకు రూ.2 కోట్లు మంజూరు
- పోలవరం ప్రాజెక్టు వద్ద మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పోలవరం ప్రాజెక్టు పరిశీలన, అధికారులతో సమీక్షించిన సీఎం



**పోలవరం, సింధూరదర్శిని:**
ఈ ఏడాది ఆగస్టు 14 తేదీన అనకాపల్లిలో గోదావరి జలాలకు అఖండ హారతి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ముందు అనకాపల్లి వరకూ పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని తరలించనున్నట్టు సీఎం తెలియచేశారు. వచ్చే ఏడాదిలోగా విశాఖకు నీటిని తరలించే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమం చేపడతామని అన్నారు. పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికల్లా పూర్తి చేస్తామని.. వర్షపు సీజన్ సహా వరద నీటి ప్రవాహాలకు అనుగుణంగా జూలైలో గ్రావిటీపై నీటిని విడుదల చేయనున్నట్టు తెలిపారు. ధవళేశ్వరం ప్రాజెక్టుకు కొత్త గేట్లను అమర్చే పనుల్ని ప్రారంభించిన అనంతరం సీఎం పోలవరం ప్రాజెక్టుకు చేరుకున్నారు. హెలికాప్టర్ నుంచి ప్రాజెక్టు పనుల్ని విహంగ వీక్షణం ద్వారా పరిశీలించిన ముఖ్యమంత్రి.. అధికారులతో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తిచేసి రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తామని అన్నారు. పోలవరం ఎడమ కాలువకు గోదావరి మిగతా 2లో...

## పోలవరం, బనకచర్లపై పిటిషన్..
### తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ పిటిషన్
- పోలవరం, కృష్ణా జలాల వినియోగం, బనకచర్ల అంశాలపై దాఖలైన వ్యాజ్యం
- ఏపీ చేపడుతున్న పనులపై స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోరిన తెలంగాణ
- పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలున్నాయన్న ధర్మాసనం
- వాటిని సరిదిద్దకముందే ఏపీకి నోటీసులు జారీ చేయడం కుదరదని స్పష్టీకరణ



**హైదరాబాద్, సింధూరదర్శిని:**
అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. మిగతా 2లో...

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్..
## రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసు!

- ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ యత్నించిందని ఒమర్ ఆరోపణ
- ఏడు రోజుల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసులో బీజేపీ డిమాండ్
- లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరిక
- ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన కాషాయదళం

**సింధూరదర్శిని:** జమ్మూకశ్మీర్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బీజేపీ, ఒమర్ అబ్దుల్లాకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసును జారీ చేసింది. ఏడు రోజుల్లోగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.

**అసలేం జరిగింది?**
ఈ నెల 11న తన నాయనమ్మ, 'మదర్-ఎ-మెహర్బాన్'గా పేరుగాంచిన బేగం అక్బర్ జహాన్ 26వ వర్ధంతి సందర్భంగా జరిగిన పార్టీ సమావేశంలో ఒమర్ అబ్దుల్లా బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా జమ్మూ డివిజన్‌కు చెందిన తమ పార్టీ ఎమ్మెల్యేను ఒక సీనియర్ బీజేపీ నేత సంప్రదించారని, పార్టీ



మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్లు, మంత్రి పదవి, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామని ఆఫర్ చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఒక సీనియర్ బీజేపీ నేత ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని కూడా ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో...



## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు

ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?
మంత్రి కొల్లు రవీంద్ర

- పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శ
- విశాఖ పడవ ప్రమాద బాధితులకు 72 గంటల్లోనే రూ.10లక్షల సాయం అందించిన ప్రభుత్వం
- జువ్వలదిన్నెలో చిచ్చుపెట్టాలని చూస్తే ఊరుకోబోమని జగన్‌కు హెచ్చరిక

**విజయవాడ, సింధూరదర్శిని:**
ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరుతో దొంగ నాటకాలు ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారుల కడుపు కొట్టి, వారి నోటికాడి కూడు లాక్కున్న జగన్‌రెడ్డి..ఇప్పుడు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం సముద్ర తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించిందని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన మత్స్యకారుడు చిన్నా అందించిన సమాచారంతో 72 గంటల పాటు గాలించినా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదన్నారు. కోస్ట్ గార్డ్, త్రీ-మెన్ కమిటీ మిగతా 2లో...

# పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్



- ముంబైలో పవన్ కుడి భుజానికి శస్త్రచికిత్స
- మూడు వారాల పాటు ఫిజియోథెరపీ అవసరమన్న వైద్యులు
- ఆదివారం పవన్‌ను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**ముంబై:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరామర్శించారు. భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌ను ఫడ్నవీస్ సోమవారం కలిసి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పవన్ కల్యాణ్ కుడి భుజానికి శనివారం సుమారు మూడున్నర గంటల పాటు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. 2016లో ఆయన భుజానికి గాయమవగా, ఇటీవలి మిగతా 2లో...

## పోలవరం, బనకచర్లపై పిటిషన్..
### తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరపు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది. ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్..
### రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసు!

(మొదటిపేజీ తరువాయి)

నోటీసులో బీజేపీ డిమాండ్లు

ఒమర్ వ్యాఖ్యలతో తమ పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగిందని బీజేపీ పేర్కొంది. జమ్మూకశ్మీర్ బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు సత్ పాల్ శర్మ ఆదేశాల మేరకు అడ్వకేట్ పరిమోక్ష్ సేథ్ ద్వారా ఈ లీగల్ నోటీసును పంపింది. ఒమర్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని, దురుద్దేశపూర్వకమైనవని నోటీసులో స్పష్టం చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయంగా దెబ్బతీసేందుకే ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొంది.

ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా ఏడు రోజుల్లోగా ఈ ఆరోపణలను లిఖితపూర్వకంగా ఉపసంహరించుకోవాలని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని కూడా సూచించింది.

**చర్యలకు సిద్ధమన్న బీజేపీ**

గడువులోగా ఒమర్ స్పందించకపోతే రూ.100 కోట్ల నష్టపరిహారం కోరుతూ సివిల్ పరువు నష్టం దావా వేస్తామని బీజేపీ హెచ్చరించింది. దీంతోపాటు చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభిస్తామని నోటీసులో స్పష్టం చేసింది. ఈ ఆరోపణలను బీజేపీ మొదటి నుంచి ఖండిస్తోంది. రాజకీయంగా ప్రేరేపితమైన ఈ వ్యాఖ్యల వెనుక తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర ఉందని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ నోటీసుతో జమ్మూకశ్మీర్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఒమర్ అబ్దుల్లా దీనిపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ పర్యటనల్లో అభిమానులు, కార్యకర్తల తాకిడి కారణంగా ఆ గాయం తీవ్రతరమైంది. దీంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని వైద్య బృందం వెల్లడించింది. ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు ఆసుపత్రికి వెళ్లి పవన్‌ను పరామర్శించారు. ఆయనను విశ్రాంతి తీసుకోవాలని కోరుతూ, త్వరగా కోలుకుని ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు పవన్ మూడు వారాల పాటు ఫిజియోథెరపీ తీసుకోవాల్సి ఉంటుంది. ఆరు నెలల తర్వాత ఆయన ఎడమ భుజానికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఫడ్నవీస్ పరామర్శ రాజకీయాలకు అతీతంగా నాయకుల మధ్య ఉన్న సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా నిలిచింది. తనను పరామర్శించినందుకు ఫడ్నవీస్‌కు పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)


నివేదికల ఆధారంగా వారు మరణించినట్లు నిర్ధారించి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

ఇలాంటి దురదృష్టకర ఘటనను కూడా జగన్ రాజకీయం చేస్తున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. “ప్రభుత్వం బాధితులకు కొండంత ధైర్యాన్నిస్తే.. మీరు శవ రాజకీయాలు చేయడానికి వెళ్తున్నారా?” అని ప్రశ్నించారు.

గతంలో వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు కాలి బూడిదైతే కనీసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి ఆదుకుందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు అండగా నిలుస్తోందని రవీంద్ర వివరించారు. వేట నిషేధ భృతిని ఏకంగా రూ. 20,000కి పెంచి, రూ. 258 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారుల చెరువుల హక్కులను కాలరాసేందుకు జగన్ తెచ్చిన దుర్మార్గపు జీవో నెం. 217ను రద్దు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గతంలో హుద్‌హుద్ తుపాను సమయంలో చంద్రబాబు దెబ్బతిన్న బోట్లకు రూ. 6 లక్షల చొప్పున సాయం అందించారని, వేలమంది ఆక్వా రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. మత్స్యకారుల రక్షణ కోసం 4,560 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను ఉచితంగా అందించామని, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు. జువ్వలదిన్నె వంటి చోట్ల కులాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో మత్స్యకారులకు ఏం చేశారో దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.






# ఫాస్ట్‌ట్రాక్‌లో పోలవరం పనులు

(మొదటిపేజీ తరువాయి)

జలాలను విడుదల చేసి ఆగస్టు 14న అనకాపల్లి జిల్లాలో గోదావరి జలాలకు స్వాగతం పలికి అఖండ హారతి ఇస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని ప్రతీ నెలా ప్రజలకు వివరిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు జిల్లాలకు భారీ ప్రయోజనం కలుగుతుందని సీఎం చెప్పారు. 7.2 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందుతుందని, 23.5 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, 28.5లక్షల మందికి తాగునీరు అందించవచ్చని వివరించారు. 23.44టీఎంసీల నీటిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకోవచ్చని, జలవిద్యుత్ ప్రాజెక్టు పూర్తయితే 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. హైబ్రిడ్ మోడల్‌లో పంప్డ్ స్టోరేజ్ అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించినట్లు చెప్పారు.

**నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం**

2014లో ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశామని, నిర్వాసితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికే పోలవరం జిల్లాను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. రంపచోడవరం నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకుని పోలవరం జిల్లా ఏర్పాటు చేశామని, పునరావాస బాధ్యతను నెరవేర్చేందుకు పని చేశామని తెలిపారు. గతంలో పరిహారం విషయంలో అనేక ఫిర్యాదులు వచ్చేవని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. నిజమైన అర్హులకు న్యాయం చేస్తున్నామని, ఒక ప్రాజెక్టు వల్ల కొందరు లాభపడితే మరికొందరు నష్టపోతారని, నష్టపోయిన వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. 2019 నాటికే పోలవరం పనుల్లో 72 శాతం పూర్తి చేశామని, అనంతరం వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాజెక్టుపై కక్షపూరిత ధోరణి ప్రదర్శించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. టెండర్లు రద్దు చేయవద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటీ సూచించినా పట్టించుకోలేదన్నారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా గుర్తించలేదని, దానిని మళ్లీ నిర్మించాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం అదే డయాఫ్రం వాల్‌పై ఈసీఆర్ఎఫ్ నిర్మాణం కొనసాగుతోందని చెప్పారు. 2014 నుంచి ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్టుపై 136 సార్లు సమీక్ష నిర్వహించానని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు విడుదల చేయించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమర్థవంతంగా పనిచేస్తోందని, అధికారులు సమయం కేటాయించి పనులు వేగంగా పూర్తయ్యేలా మార్గనిర్దేశనం చేస్తున్నారని చెప్పారు. ప్రాజెక్టును ఫాస్ట్‌ట్రాక్‌లో పెట్టామని, ప్రస్తుతం మొత్తం పనుల్లో 89 శాతం మేర పూర్తయ్యాయని వెల్లడించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు పూర్తి చేస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 15 శాతం పనులు పూర్తి చేసి రూ.7,100 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

**సెప్టెంబరులో వెలిగొండ**

వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులు పూర్తి చేసి సెప్టెంబరు 1 తేదీన ప్రాజెక్టు ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. గత పాలకులు పనులు పూర్తి కాకుండానే



ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని.. టన్నెల్ బోరింగ్ మిషన్ ను తీయకుండానే ప్రాజెక్టు పూర్తి అయ్యిందని మభ్య పెట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల శ్రవంతి ద్వారా అనకాపల్లికి, అనంతరం విశాఖకు గోదావరి జలాలను అందించి, తదుపరి గోదావరి–నాగావళి నదుల అనుసంధానాన్ని చేపడతామన్నారు. పోలవరం పూర్తయితే ప్రాజెక్టులో 194 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఏర్పడుతుందని. వరద జలాల్లో మరో 200 టీఎంసీలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. స్పిల్‌వే, రేడియల్ గేట్లు, కాఫర్ డ్యాం పనులు పూర్తయ్యాయని తెలిపారు. 36 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని తట్టుకునేలా గేట్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. గ్యాప్–1లో 40 శాతం, గ్యాప్–2లో 30 శాతం, గ్యాప్–3లో 100 శాతం పనులు పూర్తయ్యాయని, ప్రణాళిక ప్రకారమే పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు కోసం మొత్తం 94,152 ఎకరాల భూమిని సేకరించామని, అక్టోబర్ 2026 నాటికి భూసేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. పునరావాసం కింద ఇప్పటికే 17,500 కుటుంబాలను తరలించామని, 2027 మార్చి నాటికి మిగిలిన వారందరికీ పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో 17,118ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన పనులు కూడా 2027 మార్చికల్లా పూర్తి అవుతాయని వెల్లడించారు. కుడికాల్వ ఎర్త్‌వర్క్ 100 శాతం పూర్తయ్యాయని, ఎడమకాల్వ ఎర్త్‌వర్క్ 99 శాతం పూర్తయ్యాయని తెలిపారు. కుడికాల్వపై స్ట్రక్చర్లలో మరో 4 శాతం మాత్రమే మిగిలి ఉందని, ఎడమకాల్వ స్ట్రక్చర్లు 83 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. లెఫ్ట్, రైట్ ఇరిగేషన్ టన్నెల్ పనులు 100 శాతం పూర్తయ్యాయని తెలిపారు.

**ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతోంది**

జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించే ముందు రాష్ట్ర ప్రభుత్వం రూ.4,730 కోట్లు ఖర్చు చేసిందని గుర్తుచేశారు. ఫేజ్–1 పనులకు కేంద్ర ప్రభుత్వం రూ.30,436 కోట్లకు ఆమోదం తెలిపిందని, గత రెండేళ్లలోనే రూ.8,823 కోట్లు విడుదల చేసిందన్నారు. అందులో రూ.7,100 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.3,835 కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని చెప్పారు. 22,058 నిర్వాసిత కుటుంబాలకు రూ.2,250 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉందని, ఇంటి స్థలం కొనుగోలు చేసుకునే వారికి అదనంగా రూ.2 లక్షలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి శుభారంభమని, ప్రజల చిరకాల వాంఛ, దశాబ్దాల కోరిక అని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చితో ఫేజ్–1 పూర్తవుతుందని, అనంతరం వెంటనే ఫేజ్–2 పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఉత్తరాంధ్ర సుజల శ్రవంతి ద్వారా అనకాపల్లికి, ఆపై విశాఖకు గోదావరి జలాలు అందించి, తర్వాత గోదావరి–నాగావళి అనుసంధానాన్ని అమలు చేస్తామని తెలిపారు.

**ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యం చేశారు**

గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను కూడా అటకెక్కించిందని, వాటితో పాటు అన్ని సాగునీటి ప్రాజెక్టులను సరిచేస్తే మరో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు సరైన దిశలో సాగుతుండటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నప్పుడు తీవ్ర మనోవేదనకు గురయ్యానని, కొన్ని సందర్భాల్లో నిద్ర కూడా పట్టలేదని పేర్కొన్నారు. భగవంతుడి ఆశీర్వాదం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో తిరిగి ప్రాజెక్టు గాడిలో పడిందన్నారు. జలధార కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించామని, నీరు ఉన్న ప్రాంతాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జలధార––జలహారతి పనులను రూ.3,300 కోట్లతో ప్రారంభించామని, సర్దుబాటు పనుల కోసం ప్రతి జిల్లాకు అదనంగా రూ.2 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ప్రతీ గ్రామంలో కురిసే వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మళ్లించి సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**37 సార్లు సందర్శన– 136 సార్లు సమీక్షలు**

ప్రాజెక్టులోని ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 2, గ్యాప్ 1 పనుల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు సందర్శనలో భాగంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనుల్ని కూడా ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు డ్యామ్ సైట్ వద్ద కాన్ఫరెన్సు హాలులో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 2, గ్యాప్ 1 పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కుడి, ఎడమ కాలువల కనెక్టివిటీ టన్నెల్ పనులు ఈ నెలాఖరుకు పూర్తి అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రాజక్టు డ్యామ్ కు చేరుకునే వివిధ రోడ్లు, కుడి, ఎడమ గట్లకు సంబంధించిన పనులు, గండి పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. పునరావాసం, పరిహారం అందించే విషయంలో నిర్వాసితులకు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే అంశంపై నిరంతరం శ్రద్ధ వహిస్తున్న సీఎం చంద్రబాబు 2014 నుంచి ఇప్పటి వరకూ 37 సార్లు ప్రాజెక్టును నేరుగా సందర్శించారు. అలాగే ప్రాజెక్టు సైట్ తో పాటు సచివాలయంలో 136 సార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థ సారథి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల శాసన సభ్యులు, జలవనరులశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## గోవధ కేసు.. సీఎం విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట!

ఏ రోజూ రాష్ట్రంలో ఆవులను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశం – ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

పదేళ్లు దాటిన లేదా సంతానోత్పత్తికి పనికిరాని జంతువుల వధకు అనుమతి ఉందని వాదన

హైకోర్టు ఉత్తర్వులకు సవరణ అవసరమన్న సుప్రీంకోర్టు


తమిళనాడు:ఆవులు, దూడల వధపై మద్రాస్ హైకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలకు సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ఏ రోజూ రాష్ట్రంలో ఆవులు, దూడలను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే విధిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 1958 తమిళనాడు జంతు సంరక్షణ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు సంపూర్ణ నిషేధం విధించిందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ చట్టం ప్రకారం 10 ఏళ్లు దాటిన లేదా వ్యవసాయం, సంతానోత్పత్తికి పనికిరాని పశువులకు సంబంధిత అధికారుల ధ్రువీకరణతో వధకు అనుమతి ఉందని ప్రభుత్వం వాదించింది. అలాంటి చట్టపరమైన వెసులుబాట్లు ఉన్నప్పటికీ అన్ని సందర్భాల్లోనూ వధను




పూర్తిగా నిషేధించడం చట్ట పరిధిని మించిపోయిన చర్య అని పేర్కొంది. వాదనలు విన్న సుప్రీంకోర్టు, మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులకు “సవరణ అవసరం ఉంది” అని వ్యాఖ్యానించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలును తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతివాదుల నుంచి సమాధానం కోరుతూ విచారణను వాయిదా వేసింది. బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా ఆవులను వధిస్తున్నారని ఆరోపిస్తూ ఇందు మక్కల్ కట్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, అధికారికంగా గుర్తింపు పొందిన కబేళాల్లో మాత్రమే జంతువుల వధ జరగాలని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లోని ఆర్టికల్–48ను ప్రస్తావిస్తూ ఆవులు, దూడల వధను నిరోధించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు చట్టాన్ని మించిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడంతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.

# మృతుల కుటుంబాలకు రొయ్యల కంపెనీ ఆర్థిక సాయం

**ఎమ్మెల్యే చేతుల మీదుగా ఒక్కొక్కరికి ఆరు లక్షలు**
**మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సొంత నిధులు ఒక్కొక్కరికి 50,000**



గూడూరు( సింధూరదర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; కోట మండలం చంద్రశేఖరపురం వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదం మృతి చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలకు రొయ్యల కంపెనీ వారితో మాట్లాడి ఒక్కొక్క కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని నేను వ్యక్తిగతంగా ఒక కుటుంబానికి 50,000 ఇవ్వడం జరిగిందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చంద్రశేఖరపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు రొయ్యల కంపెనీ యాజమాన్యం వారిసహకారంతో ఒక కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయ చెక్కున ఎమ్మెల్యే మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి చెక్‌పోస్ట్‌ల విధులు నిర్వహిస్తున్న ఇద్దరు యువకులు ప్రైవేటు రొయ్యల కంపెనీ బస్సు ఢీకొనడంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయని ఒక దుకాణం పూర్తిగా ధ్వంసం అయిందని రొయ్యల కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు. గాయపడిన వారి వైద్య ఖర్చులు కంపెనీ యాజమాన్యం భరిస్తుందని దుకాణం కోల్పోయిన వారికి నష్టపరిహారం అందిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ ,దశరథ రామిరెడ్డి, మోహన్ రెడ్డి, జలీల్, రహీం,శివకుమార్, హరికుమార్, శ్రీనివాసులు, నరసింహుల నాయుడు, ముప్వా చరణ్, గంటా మధు కృష్ణ,లీలావతి ,భారతి తదితరులు పాల్గొన్నారు.



## పేదవారందరికీ ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ: ఎమ్మెల్యే పాశం

గూడూరు( సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా ; పేద ప్రజలకు ఇచ్చిన నివేశ స్థలాలను అమ్ముకుని మరల పట్టాలు కావాలని వస్తే ఇచ్చేది లేదని పేద ప్రజల నివేశస్థలాలను ఎవరైనా కొంటే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఠా వర్కర్స్ వారికి ఇంటి స్థలాల పట్టాలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అందించారు. పలువురు పట్టణ ప్రజలు ఎమ్మెల్యే ని కలిసి తమ సమస్యలను తెలియజేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదవారందరికీ ఇంటి స్థలాల పట్టాలను అందిస్తున్నామని ఇల్లులు నిర్మించుకొని జీవనం సాగించాలని సూచించారు. కొంతమంది ఇంటి స్థలాలను అమ్ముకొని మరలా మాకు పట్టాలు కావాలని వస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. పేద ప్రజలకు మాయ మాటలు చెప్పి ఎవరైనా స్థలాలు కొంటే వాటిని రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్‌కుమార్, దశరథ రామిరెడ్డి, మోహన్ రెడ్డి, జలీల్, రహీం,శివకుమార్, హరికుమార్, లీలావతి, భారతి తదితరులు పాల్గొన్నారు.


## సర్ ప్రక్రియను మూడు నెలలు పొడిగించాలి

**సీపీఐ నియోజవర్గ కార్యదర్శి జి.శశి కుమార్**



గూడూరు( సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; దేశ వ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ చేపట్టిన సమగ్ర ఓటరు జాబితా ( సర్) ను మూడు నెలలు పాటు పొడిగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జమాలుల్లా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఒక నెలలో ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీచేయడం తో అధికారులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సర్ ప్రక్రియ కొరకు అధికారులు ఇంటికి వెళ్లి నప్పుడు వారు లేకపోవడం తో వారి ఓట్లు నమోదు చేశారా , తొలగించారా అనే సందేహాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. కేంద్ర ఎలక్షన్ కమిషన్ , కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తోందన్నారు.
గత నెల రోజుల నుండి అధికారులు సర్ తో పూర్తి గా సమయాన్ని కేటాయిస్తూ, ఇతర పనులను వదిలేస్తున్నారన్నారు. అధికారులు సర్ వలన ఎంతో సతమతం అవుతున్నారు . ఈ ప్రక్రియ సరిగా జరగడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీలు ఓట్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో కూడా ఓట్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. కొన్ని చోట్ల నామా మాత్రంగా జరుగుతుందని ఎద్దేవా చేశారు . సమగ్ర ఓటరూ జాబితాను పూర్తిగా పారదర్శకంగా చేయాలంటే మూడు నెలలు పొడిగించాలని పేర్కొన్నారు. అనంతరం ఆర్డీవో అరుణకుమారి కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి జి. రమేష్ , ఏ. ఐ. వై.ఎఫ్ జిల్లా నాయకులు సి.వి.ఎల్, బి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ పురోగతిపై కమిషనర్ సమీక్ష



నెల్లూరు (సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మూలాపేట, పాత మున్సిపల్ కార్యాలయం సచివాలయాల పరిధిలోని ప్రాంతాలలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమ పురోగతిని సోమవారం సమీక్షించారు. సచివాలయాల పరిధిలోని పోలింగ్ స్టేషన్ లలో ఎస్.ఐ.ఆర్ నమోదు శాతం పరిశీలించి, సంబంధిత బి.ఎల్.ఓ లతో మాట్లాడి ఓటర్ల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్ గడువు రేపటితో ముగియనున్నందున నిర్దేశించిన సమయంలోపు తప్పనిసరిగా వంద శాతం ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సమగ్ర ఓటర్ జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాజర్, కిరణ్, రవి, అజయ్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను జయప్రదం చేయండి: జిల్లా అధ్యక్షులు డిపి పోలయ్య పిలుపు



గూడూరు( సింధూరదర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; ఐ ఎఫ్ టి యు జిల్లా 3వ మహాసభను జూలై 15న గూడూరులో రిటైర్డ్ అధికారుల భవనంలో జరుగుతుందని ఆ మహాసభకు ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య పాల్గొంటారు అని జిల్లా అధ్యక్షులు డీపీ. పోలయ్య తెలిపారు.కావున జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని ఆ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. సోమవారం గూడూరు లో రిటైర్డ్ అధికార భవనంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశ సంపదను సృష్టించే కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమైనవని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ఈ కోడ్స్ ద్వారా హరించే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం వల్ల లక్షలాది మంది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడం, కనీస వేతన చట్టాలు అమలు కాకపోవడం, కార్మిక సంక్షేమ చట్టాలను యాజమాన్యాలు ఉల్లంఘిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. దేశవ్యాప్తంగా "సమాన పనికి సమాన వేతనం" సూత్రాన్ని అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, సామాజిక భద్రతా పథకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికోద్యమాన్ని బలోపేతం చేసేందు, సమస్యలపై పోరాడేందు అవసరమైన నాయకత్వాన్ని రూపొందించుటకు జిల్లా 3వ మహాసభలను జూలై 15న గుడూరు, (కామ్రేడ్ రాగన్న హాలు) రిటైర్డు ఉద్యోగుల భవనము నందు నిర్వహించుకుంటుంది.

ఈ సభలకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిల్లా అధ్యక్షా కార్యదర్శులు. నాయకులు, రత్నయ్య పాల్గొనారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం




గూడూరు( సింధూరదర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ ట వెస్ట్ క్లబ్స్ నూతన కార్యవర్గంగా వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ గా పి. గోపినాథ్ రెడ్డి , టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ గా పి.ప్రసాద్, వెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ గా షేక్. ఇంతియాజ్‌ని సెక్రటరీస్ గా కావేరి,రాజేంద్ర ప్రసాద్,శివట్రెజరర్స్‌గా శివరాం,బషీర్, రత్నయ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం కి ఇన్స్టిలేషన్ ఆఫీసర్‌గా ఇచ్చేసిన పాస్ట్ గవర్నర్ కె.చిన్నపరెడ్డి ఎన్నుకొనబడిన ప్రెసిడెంట్స్, సెక్రటరీస్, ట్రెజరర్స్ దగ్గర ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం కి చీఫ్ గెస్ట్ గా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంజేఫ్ లయన్ డి.యస్. కుమార్‌లి ఇచ్చేసారు మరియు వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంజేఫ్ లయన్ ఆర్.వి. రావు, పాస్ట్ రీజియన్ చైర్మన్ ఎంజేఫ్ లయన్ షేక్ రియాజ్ అహ్మద్,రీజియన్ చైర్మన్ లయన్ ఆదిశేషారెడ్డి,జోన్ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి,జోన్ చైర్మన్ రూపేష్ రెడ్డి,సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి.గోపాల్ రెడ్డి,సీనియర్ రొటేరియన్ దశరథ రామిరెడ్డి,నెల్లూరు ప్రతిభ క్లబ్ నుంచి యస్.యస్.వి. రామ్మోహన్,ప్రెసిడెంట్ రూపేష్, లక్ష్మి నారాయణ,సూళ్లూరుపేట క్లబ్ నుంచి ప్రెసిడెంట్ అరుణ కుమారి, పాస్ట్ ప్రెసిడెంట్ లలిత, అప్పారావు,హేమలత, రాధాకృష్ణ, అంకుల్ రావు, గూడూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ టి. సురేష్, సెక్రటరీ సాయి సునీల్ మరియు గూడూరులోని లయన్స్ క్లబ్ సభ్యులు అందరూ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులుకి అభినందనలు తెలియజేశారు.

## బాధితులకు న్యాయం చేస్తాం:జిల్లా ఎస్పి డా.అజిత వెజెండ్ల



నెల్లూరు( సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా ; ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల మరియు ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 157ఫిర్యాదులు స్వీకరించారు.

**ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదు.**
**ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలి.**

ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలి. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి అని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. పి జి ఆర్ ఎస్ నందు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్. పి తో పాటు అడిషనల్ ఎస్. పి అడ్మిన్ సౌజన్య , నెల్లూరు టౌన్ దీక్ష గిరిధర్ , సీఐ సుబ్బారావు భక్తవత్సల్ రెడ్డి దశరద రామారావు , శ్రీనివాసులు రెడ్డి మరియు పీజీఆర్‌ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కార్ భూములకు రెక్కలు




సర్కారు భూమిలో నాటిన హెచ్చరిక బోర్డు మాయం చేసిన భూకబ్జాదారుడు

**భూ కబ్జాదారులకు సర్కారు భూములు వరం**

**రెవెన్యూ అధికారులకు కాసుల పంట**

**సర్కార్ భూములతో కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు పన్నాగం**

**కబ్జాదారులతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారడం లేదంటున్న రెవిన్యూ ప్రజలు**

**కూటమి ప్రభుత్వంలోనూ మారని అధికారుల తీరు**

**సర్కార్ భూములే టార్గెట్ గా భూ కబ్జాదారులు**

**రెవెన్యూ అధికారుల అండదండలతో కబ్జాల పర్వం**

**రికార్డులు తారుమారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం**


గూడూరు( సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మాత్రం మారడం లేదంటూ మండల కేంద్రంలోనూ, రెవెన్యూలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. చిల్లకూరు మండలం కడివేడు రెవిన్యూలో జాతీయ రహదారి ఆనుకొని విస్తారంగా ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే సర్కారు భూములు కబ్జాలకు గురవుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తూ..! ముడుపుల మత్తు లో మీనమేషాలు లెక్కిస్తూ..! మాకేమి సంబంధం లేదన్నట్లు, భూ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారంటూ..! మండల కేంద్రంలోనూ , రెవెన్యూ లోని ప్రజల నుండి సర్వత్ర విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

### రెవిన్యూ అధికారులు నాటిన హెచ్చరిక బోర్డు మాయం

కడివేడు రెవిన్యూ పరిధిలోని బుధనం టోల్ ప్లాజా ఆను కొని కబ్జాకు గురైన సర్వే నంబర్ 953లో సుమారు 5 ఎకరాల సర్కార్ భూమిలో 2024లో రెవిన్యూ అధికారులు ఎవరు ప్రవేశించరాదని హెచ్చరిక బోర్డును నాటారు.

### రీ సర్వేలో అధికారుల చేతివాటం

కబ్జాకు గురైన సర్కార్ భూమిలో నాటిన హెచ్చరిక బోర్డులను రీ సర్వేలో భాగంగా రెవిన్యూ అధికారులు , భూకబ్జాదారులు కుమ్మక్కై కోట్లాది రూపాయల విలువ చేసే సర్కార్ భూముల్లో నాటిన హెచ్చరిక బోర్డులను తొలగించి, రీ సర్వేలో గుట్టు చప్పుడు కాకుండా భూ కబ్జాదారుల పేర్లు నమోదు చేసేందుకు భూ కబ్జాదారులు అధికారులకు లక్షలాది రూపాయలు ముడుపులు ముట్ట చెప్పినట్లు తెలుస్తుంది, నకిలీ పట్టాలతో రికార్డులను తారుమారు చేసి భూ కబ్జాదారుల పేర్లను నమోదు చేసేందుకు విశ్వప్రయత్నాలు జరుగుతుండడంతో




2024 సంవత్సరంలో సర్కార్ భూమిలో నాటిన హెచ్చరిక బోర్డు

కోట్లాది రూపాయలు విలువ చేసే సర్కార్ భూముల్లో నాటిన హెచ్చరిక బోర్డులను తొలగించిన , రెవిన్యూ అధికారులు మాత్రం మాకు ఏమీ తెలియదు, మేము బిజీగా ఉన్నాము, ఎన్ని పనులు అని చేయాలి, చేస్తాములే అంటూ కాలయాపన చేస్తూ, భూ కబ్జాదారుల నుండి అందిన కాడికి దోచుకుంటూ... దాచుకొని విలాస వంతంగా జీవిస్తూ కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారని, సర్కారు భూములకు ఉన్నతాధికా రులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల సర్కారు భూములను కొల్లగొట్టి కబ్జాదారులు రెవెన్యూ అధికారుల వాటాల పర్వం జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా దర్జాగా సాగుతున్నట్లు తెలుస్తుందని, నాటిన హెచ్చరిక బోర్డులను తొలగించిన రెవెన్యూ అధికారులు మౌనంగా ఉండడంతోనే తెలుస్తుంది అధికారుల తీరుకు నిలువెత్తు నిదర్శనం అని, భూ కబ్జాదారులతో కుమ్మక్కై అందిన కాడికి దోచుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. జిల్లా ఉన్నత అధికారులైన స్పందించి, సర్కార్ భూములకు భద్రత కల్పించి భూకబ్జాలకు గురికాకుండా కాపాడి, భూ కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలుస్తుంది.

### చిల్లకూరు తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి వివరణ

సర్కార్ భూముల్లో నాటిన హెచ్చరిక బోర్డులు భూకబ్జాదారులు మాయం చేసిన వైనం పై తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి నీ " సింధూర దర్శిని " ఎడిటర్ వివరణ కోరగా రెండు రోజుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు.



## అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం

**వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**ప్రతి అర్జీని జాప్యం లేకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

నెల్లూరు (సింధూరదర్శిని) 13జూలై నెల్లూరు జిల్లా; అర్జీదారులు సంతృప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్లు వంశీ కృష్ణ, కేశవర్ధనరెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు.వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి మానవతాదృకృథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏశాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ప్రతిరోజూ తమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలి ంచి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధా నంగా భూ సమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాల న్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపో తున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రతి అర్జీని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



గూడూరు ( సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; గూడూరు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ పార్సెల్ ఆఫీస్ సమీపంలో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్య మైంది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న గూడూరు ఒకటో పట్టణ ఎస్ఐ మనోజ్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరు కుని పరిశీలించారు. మృతుడి వివరాలు, మృతికి గల కారణాలపై ప్రాథమిక విచారణ చేపట్టారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతునికి 40 సంవత్సరాలు ఉండవచ్చని , మృతుడు కాఫీ రంగు టీ షర్టు, ఆలివ్ గ్రీన్ ప్యాంటు ధరించి ఉన్నాడు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి గుర్తింపునకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసిన వారు ఒకటవ పట్టణ సీఐ 9490413803 సమాచారం అందించాలని కోరారు.



## సర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం

**తాసిల్దార్ సుభద్ర, ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి**


గూడూరు( సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నెలరోజులుగా జరుగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి, తిరుపతి వారి ఆదేశాల మేరకు మండలంలోని అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా మండలంలోని 49 పోలింగ్ కేంద్రాల్లో సర్ సర్వే 100 శాతం పూర్తి అయిందని, ఇంకనూ ఏవైనా సవరణలు ఉంటే మంగళవారం వరకు అవకాశం ఉన్నదని తెలిపారు.ఈ జూలై 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత కొత్తగా ఓటును సంబంధిత బి ఎల్ ఓ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మరియు ఏ ఈ ఆర్ ఓ సుభద్ర , ఎంపీడీవో మరియు అడిషనల్ ఏ ఈ ఆర్ ఓ రామ్మోహన్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు పాల్గొన్నారు.

## గూడూరును జిల్లాగా ప్రకటించాలి

**కంకణాల పెంచలనాయుడు**




గూడూరు (సింధూరదర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా; గూడూరు పట్టణంలో గత 225 రోజులుగా గూడూరు జిల్లాగా ప్రకటించాలని గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏర్పాటుచేసిన శిబిరం వద్దకు గూడూరు ప్రజలు వచ్చి సంఘీభావం తెలుపు తున్నారు. జ్యుడీషియల్ మాజీ జడ్జి బాషా నవాజ్ ఖాన్ శ్రీనివాసరావు గూడూరు జిల్లా పోరాట సమితి అధ్యక్షుడు కంకణాల పెంచల నాయుడు, యారం వెంకట సుబ్బయ్య, మంజులమ్మ, శ్రీగౌరి, ఎల్లసిరి సుబ్బారెడ్డి చిరంజీవి, కనగలూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## సమాచార హక్కు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

**రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ ఒంటేరు రవి బాబు**

నెల్లూరు( సింధూర దర్శిని) 13 జూలై నెల్లూరు జిల్లా ; సమాచార హక్కు చట్టాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమర్థవంతంగా అమలు చేసి, దరఖాస్తుదారులకు నిర్ణీత గడువులోగా సమాచారాన్ని అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ ఒంటేరు రవి బాబు సూచిం చారు. సోమవారం నెల్లూరు పట్టణంలోని చెముడుగుంట జెడ్పీ హైస్కూల్, పంచాయతీ కార్యాలయం, విక్రమ సింహపురి యూనివర్సిటీ, విద్యుత్ భవన్, డీఈఓ కార్యా లయం, జిల్లా పరిషద్, డిపివో, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాకోర్టు, జిల్లారిజిస్ట్రార్, డియంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, డిఎస్పీ, కలెక్టరేట్, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) అమలుపై ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో చట్టం అమలుకు సంబంధించి అధికారులు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. సమాచార హక్కు దరఖాస్తుల నమోదు, పరిష్కారానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే కీలకమైన చట్టమని పేర్కొన్నారు. చట్టం కింద అందిన దరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించి, దరఖాస్తుదారులకు పూర్తి సమాచారాన్ని అందించడం ప్రతి ప్రజా సమాచార అధికారి బాధ్యత అని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి మొదటి అప్పీలేట్ అధికారి వివరాలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డు ప్రదర్శించాలని సూచిం చారు. సమాచార హక్కు చట్టానికి సంబంధించిన రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సక్రమంగా నిర్వహించాలని, చట్టంలోని నిబంధనల మేరకు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని కార్యాలయ నోటీస్ బోర్డులు, వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టాన్ని అధికారులు సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.తనిఖీల సందర్భంగా గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులకు అవసర మైన సూచనలు చేసి, లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ రవి బాబు స్పష్టం చేశారు.

**ఘన స్వాగతం**

కార్యక్రమానికి ముందు రాష్ట్ర సమాచార కమిషనర్ రవిబాబు జిల్లాలో పర్యటించేందుకు సోమవారం ఉద యం ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి. వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు.



# భక్తులతో కిటకిటలాడిన అమరేశ్వరాలయం

### ఒకే రోజు సోమవారం, ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి కలిసి రావడంతో శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



అమరావతి, సింధూరదర్శిని: పంచారామాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వరస్వామి వారి దేవస్థానంలో సోమవారం, ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి ఒకేసారి రావడంతో అమరేశ్వరాల యం కిటకిటలాడింది. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆధ్యాత్మికంగా అత్యంత విశిష్టమైన రోజు కావడంతో భక్తులు అమరేశ్వర స్వామి వారి వద్ద అభిషేకాలు చేయించుకున్నారు. 225 ఏళ్లలో 9 సార్లు మాత్రమే ఈ అరుదైన యోగం వస్తుందని వేద పండితులు తెలిపారు. 100 శివరాత్రుల పుణ్యఫలాన్ని ఇచ్చే రోజు శివుని ఆరాధనకు పరమ పవిత్రమైందని పురోహితులు తెలిపారు. శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయడం వల్ల సకల పాపాలు తొలగిపోయి ఇళ్లలో సుఖ సంతోషాలు చేకూరుతాయని పండితులు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని శివాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

# పేదవారికి సేవ చేయటమే దైవంగా భావించాలి

### పెట్ల మరియదాస్

### వితంతువులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ




అమరావతి, సింధూరదర్శిని: చుండూరు మండల పరిధిలోని వలివేరు గ్రామంలో సైలెంట్ హార్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వితంతువుల సమావేశ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెట్ల మరియదాస్ పాల్గొని మాట్లాడుతూ అభాగ్యులకు అండగా సైలెంట్ హార్ట్ టెస్ట్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. పేదలకు సేవ చేయడమే దైవంగా భావించాలని ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని కోరారు. పేదవారి పట్ల ప్రేమ,ఆప్యాయత, స్నేహంతో ఉండి పేదలకు, వికలాంగులకు, వితంతువులకు కావల్సినటువంటి సేవను అందించడమే గొప్ప వరంగా భావించి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సైలెంట్ హార్ట్ ట్రస్ట్ ప్రతినిధులు నిర్వహిస్తున్నది గొప్ప కార్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వలివేరు గ్రామానికి చెందిన గంటేల.దాస్ మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేసినప్పుడు మనకు కూడా రెండింతలు అధికంగా సహాయాలు అందుతాయి అన్నారు. ఈ సందర్భంగా వందమంది వితంతువులకు ఐదు కేజీల బియ్యం, కేజీ వంట నూనె, కేజీ కందిపప్పు, కేజీ బంగాళ దుంపలు, కేజీ ఉల్లిపాయలు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైలెంట్ హార్ట్ ట్రస్ట్ వాలంటీర్స్ సంఖ్య ప్రసాద్, నూతలపాటి సాంబశివరావు, జమ్మలమడుగు ప్రసన్నకుమార్, గౌరీ ధనరాజ్, రాపర్ల కిషోర్, పారాబత్తిన వినోద్, గోసాల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# శావల్యాపురం వ్యవసాయ శాఖ ఏఓగా నరేంద్ర బాబు



వినుకొండ, సింధూరదర్శిని: శావల్యాపురం మండలం వ్యవసాయ శాఖ అధికారిగా నరేంద్ర బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా కొల్లూరు లో విధులు నిర్వహిస్తున్న నరేంద్ర బాబు సాధారణ బదిలీల్లో భాగంగా శావల్యాపురం మండలంకు బదిలీపై వచ్చారు. శావల్యాపురం మండలంకు సుమారు గత మూడున్నర సంవత్సరాలుగా ఈపూరు ఏఓ రామారావు ఇన్చార్జి ఏఓ గా విధులు నిర్వహిస్తున్నారు. నరేంద్ర బాబు నియామకంతో ఆయన కు సోమవారం రామారావు బాధ్యతలు అప్పగించారు.

# బాలినేనితో గుంటక సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి భేటీ

ఒంగోలు సింధూరదర్శిని: మాజీ మంత్రి,జనసేన రాష్ట్ర నాయకుడు,ప్రకాశం జిల్లా కీలక నేత బాలినేని శ్రీనివాసరెడ్డి ని మార్కాపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి,బిజెపి నాయకుడు బిజినెస్ మ్యాన్ (స్టాండర్డ్ ఫ్లోరా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్) సీ.చంద్రశేఖర్ రెడ్డిలు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువ తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఇటీవల జనసేన పార్టీ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బాలినేనికి కీలక బాధ్యతలను అప్పగించారు.ఈ నేపథ్యంలో ఎన్ డీ ఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని,వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బాలినేని సూచించినట్లు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బాలినేనిని కలిసిన వారిలో మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి, రాఘవరెడ్డి, సత్య వాసుదేవ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# అయ్యన్నపాలెంలో రేషన్ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించిన చీఫ్ విప్ జీవి

### ప్రతి లబ్ధిదారునికి రేషన్ అందుతుందిరేషన్ కంపెనీలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : చీఫ్ విప్ జీవి



వినుకొండ, సింధూరదర్శిని: బొల్లాపల్లి మండలం అయ్యన్నపాలెం రేషన్ షాప్ పరిధిలోని పాపాయిపాలెం తండావాసులు తమకు రేషన్ ఇవ్వడం లేదని ప్రజల నుండి వచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు స్పందించారు. బొల్లాపల్లి తాసిల్దార్ సుధాకర్‌తో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ యంత్రం మొరాయించడంతో రేషన్ పంపిణీలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. రేషన్ సరఫరా గడువు ప్రకారం రెండు రోజుల్లో అయ్యన్నపాలెం రేషన్ షాప్ పరిధిలోని ప్రతి కార్డు లబ్ధిదారులకు రేషన్ సరఫరా చేయాలని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశించారు. అయ్యన్నపాలెం, మేకల దీన్నే, పాపాయిపాలెం తండ రేషన్ కార్డు లబ్ధిదారులకు మంగళవారం, బుధవారం రెండు రోజులు నిరంతరాయంగా రేషన్ పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. సాంకేతిక లోపం వలన రేషన్ సరఫరా నిలిచిపోయిందని, రెండు రోజులు విధిగా రేషన్ సరఫరా జరుగుతుందని, అయ్యన్నపాలెం రేషన్ షాప్ పరిధిలోని కార్డు లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవద్దని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. రేషన్ సరఫరాలో రేషన్ డీలర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రేషన్ పంపిణీ గడువు ప్రకారం చిన్నపాటి లోపాలు జరిగితే వెంటనే సరిదిద్ది సకాలంలో కార్డు లబ్ధిదారులకు రేషన్ సరఫరా ఏ విధంగా చర్యలు తీసుకోవాలని చీఫ్ విప్ జీవి ఆదేశించారు. రేషన్ సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని, రేషన్ సరఫరా జరగకపోతే ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కోరారు.

# పేద ప్రజలకు ఆరోగ్య భరోసా సి.ఎం.ఆర్.ఎఫ్



భట్టిప్రోలు, సింధూరదర్శిని: ప్రజా సంక్షేమం, ప్రజా ఆరోగ్య రక్షణ భరోసా రెండు కళ్ళుగా సామాజిక శ్రేయస్సు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. వేమూరు నియోజకవర్గ భట్టిప్రోలు మండలంకి చెందిన 5గురికి రూ.7,03,418 ఆర్థిక సహాయం మంజూరు కాగా చెక్కులను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. భట్టిప్రోలు మండల పరిధిలో 5గురు ఇటీవల అనారోగ్యం చెంది ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఉన్నారు. వారికి సంబంధించిన వైద్యం బిల్లుల గురించి శాసనసభ్యులు నక్కా ఆనంద బాబుకు తెలియజేయడం జరిగింది. స్పందించిన ఆనందబాబు ఆ బిల్లులను ప్రత్యేక సిఫార్సు లేఖతో ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయానికి పంపించటం జరిగింది. వాటిని పరిశీలించిన ప్రభుత్వం అర్హత మేరకు రూ.7లక్షల 03వేల 418 రూపాయలు వైద్య సహాయాన్ని మంజూరు చేసింది.ఈసందర్భంగా భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన తన్నీరు వెంకటేశ్వర్లు రూ. 1 లక్ష 84 వేల 730 రూపాయలు, కోనేటిపురం గ్రామానికి చెందిన జంపని వీర రాఘవులు రూ 1 లక్ష 52 వేల 202 రూపాయలు, జొన్నా శకుంతల రూ.1 లక్ష 50 వేల రూపాయలు, వెల్లటూరు గ్రామానికి చెందిన కట్టా పవన్ కళ్యాణ్ రూ.1లక్ష 32 వేల 096 రూపాయలు, పెదలంక గ్రామానికి చెందిన వేజెండ్ల లక్ష్మణరావు రూ. 84 వేల 390 రూపాయలు మంజూరైన చెక్కులను ఆనందబాబు లబ్ధిదారులకు స్వయంగా అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. వైద్య చికిత్సల కోసం భారీ ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు. వేమూరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమకు వైద్య సహాయం మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక చొరవ తీసుకుని సిఫార్సు చేసిన వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# శివాలయంలో ఘనంగా శివపార్వతుల శాంతి కల్యాణం





పిడుగురాళ్ల సింధూరదర్శిని: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని శివాలయంలో ప్రస్తుతం జరుగుతున్న మాస శివరాత్రి మరియు శాంతి కళ్యాణ మహోత్సవం.. కళ్యాణ వేడుకలకు పెద్ద సంఖ్యలో దంపత సమేతంగా పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులు.. ఈ పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు దంపతులు.. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాలను అందజేసిన ఆలయ కమిటీ వారు.. ఉదయం నిర్వహించిన అభిషేకాలు పూజా కార్యక్రమాలకు కూడా భక్తులు ముఖ్యంగా మహిళ భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి పాలన - విద్యా వ్యవస్థకు కొత్త వెలుగు

### మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ నందు విద్యార్థులకు కిట్స్ పంపిణిలో కన్నా లక్ష్మి నారాయణ

సత్తెనపల్లి సింధూరదర్శిని: గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య విధానాల వల్ల బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. పాఠశాల లను విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. బడులను ముంచిన జగన్ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని ప్రగల్భాలు పలికిన జగన్ సర్కారు.. బడుల రూపురేఖల సంగతి అటుంచితే గత ఐదేళ్లలో లక్షల మంది విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేసింది. అసమర్థ విధానాలతో సాగిన వైసీపీ ప్రభుత్వ పాలన రాష్ట్ర విద్యావ్యవస్థ నిర్వీర్యం చేసింది బాలికలకు సైకిళ్ల పంపిణీని ఆపేసిందిడిజిటల్ వర్చువల్ క్లాస్రూంలు, ఫైబర్ గ్రిడ్ సదుపాయాలు, మున్సిపల్ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్ రూంలను తీసివేసింది. ప్రపంచం గుర్తించే మాతృభాషలో విద్య నేర్చుకునే హక్కును నశింపజేస్తూ, నిర్బంధ ఇంగ్లీష్ విద్యా విధానాన్ని అమలు చేసింది. మాతృభాషను హత్య చేసి, దేశంలోనే 3వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 19వ స్థానానికి దిగజార్చింది ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా జరపలేదు, టీచర్లకు ఒక్క నెల కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదు 'నాడు–నేడు' పేరిట ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేశామని, ఇంగ్లిష్ మీడియంతో విద్యాప్రమాణాలను మెరుగుపరిచి ప్రభుత్వ పాఠశాలలను ఉద్ధరించేశామని చెప్పుకునే గత ప్రభుత్వపు అభూత కల్పనలు జాతీయ సర్వే సంస్థ 'అసర్' బయటపెట్టింది.ఇంగ్లీషు మీడియం, ఐబీ, సీబీఎస్ఈ, ఇలా అర్థంపర్థంలేని విధానాలతో విద్యారంగంలో గత ప్రభుత్వపు గారడీవిద్య అసర్' బయటపెట్టింది. కూటమి ప్రభుత్వంలో మళ్ళీ విద్యారంగ వెలుగులు, ప్రపంచానికి అవసరమైన మేలిమి మానవ వనరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులంలో మార్పులు తెచ్చింది.మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి యువ ఉపాధ్యాయులతో విద్యాశాఖను బలోపేతం చేసింది.'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు పోషక విలువలు, రుచీ శుచీ కలిగిన ఆహారం అందిస్తోంది. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందించింది. ప్రతి శనివారం నైతిక విలువల బోధన, ఆటపాటలతో పిల్లల మానసిక వికాసానికి తోడ్పాటు అందిస్తూ 'నో బ్యాగ్ డే' అమలు చేస్తోంది.

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గంభీర్, అయ్యర్‌లు కాదు...అసలు సమస్య అదే: మంజ్రేకర్

**ఇంగ్లండ్ చేతిలో టీమిండియా 4-0తో టీ20 సిరీస్ వైట్‌వాష్ - కోచ్, కెప్టెన్‌ను తొలగించడం పరిష్కారం కాదన్న సంజయ్ మంజ్రేకర్**

**ఐపీఎల్‌లోని బ్యాటింగ్ పిచ్‌ల వల్లే బ్యాటర్లు విఫలమవుతున్నారని విశ్లేషణ - అంతకుముందు ఐర్లాండ్‌తో సిరీస్‌ను కూడా 2-0తో కోల్పోయిన భారత్**




ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడడం తెలిసిందే. ఆతిథ్యజట్టుతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 0-4 తేడాతో కోల్పోయి వైట్‌వాష్‌కు గురైంది. అంతకుముందు ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ టీమిండియా 0-2తో ఓటమి పాలైంది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలో జట్టులో సమూల మార్పులు చేయాలన్న డిమాండ్లు బలంగా వినిపిస్తుండగా, భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ భిన్నమైన వాదనను తెరపైకి తెచ్చాడు. వైఫల్యాలకు కెప్టెన్ లేదా కోచ్‌లను నిందించడం కంటే, భారత క్రికెట్ వ్యవస్థలోనే లోపం ఉందని అభిప్రాయపడ్డాడు. ఈ పరాజయానికి కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను బాధ్యులను చేస్తూ వారిని బాధ్యతల నుంచి తొలగించడం సులభమైన మార్గమని, కానీ అది సరైన చర్య కాదని మంజ్రేకర్ పేర్కొన్నాడు. “ఐపీఎల్‌లో బ్యాటింగ్‌కు విపరీతంగా సహకరించే పిచ్‌లే భారత బ్యాటర్ల వైఫల్యానికి అసలు కారణం. ఐపీఎల్ ప్రదర్శనలు ఆటగాళ్ల సామర్థ్యంపై హెవీ మేకప్ వేసినట్లుగా ఉంటాయి. ఆ గణాంకాలను చూసి సెలక్టర్లు భ్రమపడుతున్నారు” అని విశ్లేషించాడు. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం ఐపీఎల్‌లో బ్యాటర్లకు అనుకూలమైన నిబంధనలు ప్రవేశపెట్టిన వారిని బాధ్యులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో భారత జట్టు ప్రదర్శన అత్యంత నిరాశాజనకంగా సాగింది. ఒక మ్యాచ్‌లో టీమిండియా కేవలం 76 పరుగులకే ఆలౌట్ కాగా, మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 257 పరుగుల భారీ స్కోరు సాధించింది. పూర్తిస్థాయి కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇది తొలి సిరీస్ కాగా, అతడి సారథ్యంలో ఆడిన ఆరు మ్యాచ్‌లలోనూ జట్టు విజయం సాధించలేకపోయింది. 2024 టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్‌కు ఈ ఫలితాలు పెద్ద ఎదురుదెబ్బగా మారాయి. ఈ సిరీస్ విజయంతో ఇంగ్లండ్ జట్టు టీమిండియాను వెనక్కి నెట్టి ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకుంది.

# పెళ్లి పేరుతో భారత మహిళలకు వల.. జైషే మహమ్మద్ కొత్త కుట్ర!

**-పెళ్లి పేరుతో భారత మహిళలను ట్రాప్ చేస్తున్న జైషే మహమ్మద్**

**-ఆన్‌లైన్‌లో పరిచయం పెంచుకుని పాకిస్థాన్‌కు రప్పించేందుకు కుట్ర**

**-జమ్మూకశ్మీర్ నుంచి రాజస్థాన్ సరిహద్దులపైకి ఉగ్రవాదుల దృష్టి**

**-గూఢచర్యం, కొత్త నియామకాలే లక్ష్యంగా ఈ డేంజరస్ ప్లాన్**

**-సామాజికంగా బలహీనంగా ఉన్న యువతులే వీరి ప్రధాన లక్ష్యం**



పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (జేఇఎం) ఉగ్రవాద సంస్థ, భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు సరికొత్త, అత్యంత ప్రమాదకరమైన పన్నాగం పన్నింది. ప్రేమ, పెళ్లి పేరుతో భారతీయ మహిళలను వలలో వేసి, వారిని పాకిస్థాన్‌కు తరలించి, ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించుకోవాలని చూస్తోంది. ఈ కుట్రను భారత నిఘా వర్గాలు (ఐబీ) ఛేదించాయి. జైషే చీఫ్ మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలో గతేడాది అక్టోబర్‌లో ఏర్పాటైన ‘జమాత్-ఉల్-మోమినాత్’ (జేయుఎం) అనే మహిళా విభాగం ఈ కుట్రకు కేంద్రంగా పనిచేస్తున్నట్టు అధికారులు గుర్తించారు.

**ఆన్‌లైన్ ప్రేమ.. పాకిస్థాన్‌లో శిక్షణ**

ఐబీ అధికారుల కథనం ప్రకారం.. ఈ ఉగ్రముఠాలోని యువకులు భారతీయ మహిళలతో సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుంటున్నారు. ముఖ్యంగా పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలో నివసించే మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. సుమారు ఆరు నెలల పాటు వారితో ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ, ప్రేమ నటిస్తూ నమ్మకం పెంచుతారు. తాము నిజమైన ప్రేమలో ఉన్నామని, పెళ్లి చేసుకుని మంచి జీవితం ఇస్తామని నమ్మిస్తారు. ఈ సమయంలో గూఢచర్యానికి సంబంధించిన సున్నితమైన ప్రశ్నలు ఏవీ అడగకుండా జాగ్రత్తపడతారు. పూర్తిగా వారిని నమ్మించి, పెళ్లికి ఒప్పించిన తర్వాత పాకిస్థాన్‌కు రప్పించేందుకు ప్రయత్నిస్తారు. పాకిస్థాన్‌కు చేరాక, వారిని ఉగ్రవాద భావజాలంతో నింపి, గూఢచారులుగా మార్చి తిరిగి భారత్‌కు పంపేందుకు ప్లాన్ చేస్తున్నారు.

**జమ్మూకశ్మీర్ నుంచి రాజస్థాన్‌పైకి దృష్టి**

గతంలో ఇలాంటి కార్యకలాపాలు జమ్మూకశ్మీర్‌కే పరిమితం కాగా, ఇప్పుడు ఉగ్రవాదులు తమ దృష్టిని రాజస్థాన్‌పైకి మార్చారు. పాకిస్థాన్‌తో రాజస్థాన్‌కు 1,070 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు ఉండటమే దీనికి ప్రధాన కారణం. శ్రీ గంగానగర్ నుంచి బార్మర్ వరకు విస్తరించిన ఈ సరిహద్దు ప్రాంతాల్లోని యువతుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను ఐఎస్ఐ మద్దతు ఉన్న ఉగ్రవాదులు నిశితంగా పరిశీలిస్తున్నారు. సామాజికంగా ఒంటరితనం అనుభవిస్తున్న, కుటుంబ సంబంధాలు సరిగా లేని, మానసికంగా బలహీనంగా ఉన్న యువతులే వీరి ప్రధాన లక్ష్యం. ఇలాంటి వారు ప్రేమ, ఆప్యాయతలకు సులభంగా ఆకర్షితులవుతారని ఉగ్రవాదులు భావిస్తున్నారు.

**మూడు మార్గాల్లో పాకిస్థాన్‌కు చేరవేత**

యువతి పెళ్లికి అంగీకరించగానే, పాస్‌పోర్ట్ సిద్ధం చేసుకోమని చెబుతారు. రాజస్థాన్ సరిహద్దుల గుండా నేరుగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించడం వీరి మొదటి ప్రాధాన్యత. అది సాధ్యం కాకపోతే, నేపాల్ మార్గం ద్వారా లేదా సౌదీ అరేబియా ద్వారా పాకిస్థాన్‌కు చేరవేసేందుకు ప్రత్యేక ఏజెంట్ల సహాయం తీసుకుంటున్నారు. ఈ మార్గాల్లో వీరిని పాకిస్థాన్‌కు చేర్చడానికి జైషేకు చెందిన ప్రత్యేక ఏజెంట్లు పనిచేస్తున్నారని నిఘా వర్గాలు తెలిపాయి.

ఈ కుట్ర కేవలం గూఢచర్యం కోసమే కాదని, భారత్‌లో జైషే మహిళా విభాగం (జేయుఎం) నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించేందుకు కూడా ఈ పన్నాగం పన్నుతున్నారని అధికారులు హెచ్చరిస్తున్నారు. పాక్‌కు చేరిన మహిళల ద్వారా భారత్‌లోని ఇతర యువతీయువకులను ఉగ్రవాదం వైపు ఆకర్షించేలా చేయడం కూడా వారి దీర్ఘకాలిక లక్ష్యమని స్పష్టం చేశారు.

# బద్రీనాథ్ విరాళాల దుర్వినియోగం కేసు.. 32 రోజుల సీసీటీవీ ఫుటేజీ మిస్సింగ్

**కనిపించకుండా పోయిన కీలకమైన 32 రోజుల సీసీటీవీ ఫుటేజీ - ఆ వీడియోలను తిరిగి పొందేందుకు సాంకేతిక నిపుణుల ప్రయత్నాలు**

**దర్యాప్తు కమిటీ విచారణ పూర్తి చేసి దేవస్థానం సీఈఓకు 18 పేజీల నివేదిక**

**దుర్వినియోగం ఒక్కసారి కాదు, పలుమార్లు జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి**

**జులై 2 నాటి వీడియోలో నిందితుడు డబ్బు దుర్వినియోగం చేస్తున్న దృశ్యాలు**

**ఆ ఘటనకు ముందు 14 రోజుల ఫుటేజీలో కూడా కొన్ని కీలక ఆధారాలు**

శ్రీ బద్రీనాథ్ ధామ్‌లో భక్తుల విరాళాల దుర్వినియోగం కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అత్యంత ముఖ్యమైన ఆధారంగా భావిస్తున్న 32 రోజుల సీసీటీవీ ఫుటేజీ కనిపించకుండా పోయినట్లు వెల్లడైంది. తొలుత 45 రోజుల వీడియో రికార్డింగ్‌ను భద్రపరిచినట్లు అధికారులు తెలిపినా.. దర్యాప్తు బృందానికి అందులో 32 రోజుల ఫుటేజీ అందలేదని సమాచారం. ప్రస్తుతం ఆ వీడియోలను తిరిగి పొందేందుకు సాంకేతిక నిపుణులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ ఘటనపై ఏర్పాటు చేసిన నాలుగు మంది సభ్యుల దర్యాప్తు కమిటీ విచారణ పూర్తి చేసి దేవస్థానం సీఈఓకు 18 పేజీల నివేదిక సమర్పించింది. ప్రాథమిక విచారణలో భక్తుల విరాళాలు, విలువైన వస్తువుల దుర్వినియోగం ఒక్కసారి కాదు, పలుమార్లు జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విరాళాల లెక్కింపు గదిలో మరిన్ని సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రదక్షిణ మార్గంలోని ‘బ్లైండ్ స్పాట్స్’ అన్నింటినీ నిఘా పరిధిలోకి తీసుకురావాలని కమిటీ సూచించింది.




ఘటనకు కేవలం 14 రోజుల ముందు సీసీటీవీ ఫుటేజీ మాత్రమే లభించినట్లు తెలిసింది. గతంలో ఏర్పాటు చేసిన కెమెరాల స్టోరేజ్ సామర్థ్యం కేవలం 15 రోజులకే పరిమితమై ఉండటంతో పాత రికార్డులు అందుబాటులో లేకపోయాయి. జులై 2 నాటి వీడియోలో నిందితుడు డబ్బు దుర్వినియోగం చేస్తున్న దృశ్యాలు కనిపించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే ఆ ఘటనకు ముందు 14 రోజుల ఫుటేజీలో కూడా కొన్ని కీలక ఆధారాలు లభించినట్లు సమాచారం.

ఈ కేసులో పారదర్శకత కోసం జులై 7న శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ కార్యాలయంలో వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్న ప్రమోద్ నౌటియాల్‌ను సస్పెండ్ చేసింది. విధుల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా తేలడంతో ఆయనకు ముందుగా షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం కమిటీ నిర్వహించిన విచారణలో ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు గుర్తించడంతో తదుపరి చర్యలు చేపట్టింది.




# జూన్ ‘ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డుకు నామినేషన్లలో శుభ్‌మన్ గిల్

**-జూన్‌లో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చిన గిల్**

**బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మొసద్దెక్ హుస్సేన్ కూడా రేసులో**

**-పోటీలో ఉన్న న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ నాథన్ స్మిత్**

**-ఆఫ్ఘన్‌తో వన్డే, టెస్టు ఫార్మాట్‌లో అద్భుతంగా రాణించిన గిల్**

**-వన్డే సిరీస్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనే 238 పరుగులు**

జూన్ నెలకు గానూ ఐసీసీ పురుషుల ‘ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డుకు భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నామినేట్ అయ్యాడు. జూన్ నెలలో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చిన గిల్‌తో పాటు బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మొసద్దెక్ హుస్సేన్, న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ నాథన్ స్మిత్ కూడా ఈ అవార్డు కోసం పోటీలో ఉన్నట్లు ఐసీసీ సోమవారం ప్రకటించింది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన హోం సిరీస్‌లో గిల్ టెస్టు, వన్డే ఫార్మాట్లలో అద్భుతంగా రాణించాడు. న్యూ చండీగఢ్‌లో జరిగిన ఏకైక టెస్టులో 126 పరుగులు చేసి భారత ఇన్నింగ్స్ విజయానికి కీలకంగా నిలిచాడు. అనంతరం వన్డే సిరీస్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనే 238 పరుగులు సాధించాడు. తొలి వన్డేలో 66 బంతుల్లో 84 పరుగులు చేసిన గిల్, లక్నో వన్డేలో కాళ్ల నొప్పితో ఇబ్బంది పడుతూనే 110 బంతుల్లో 154 పరుగులు చేసి భారత్‌కు విజయం అందించాడు. ఆ మ్యాచ్‌తో పాటు సిరీస్‌లోనూ అత్యుత్తమ ఆటగాడిగా నిలిచి, భారత్ 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగేళ్ల విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మొసద్దెక్ హుస్సేన్ ఆస్ట్రేలియాపై తన జట్టుకు చారిత్రక 2-1 వన్డే సిరీస్ విజయం అందించడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు, న్యూజిలాండ్ పేసర్ నాథన్ స్మిత్ ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 16 వికెట్లు పడగొట్టి 2-1తో సిరీస్ గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనలతో ఇద్దరూ జూన్ నెల ఐసీసీ ‘ప్లేయర్ ఆఫ్ ది మంత్’ అవార్డు రేసులో చోటు దక్కించుకున్నారు.

# నష్టాల నుంచి గట్టెక్కిన సూచీలు..

**స్వల్ప లాభాలతో ముగిసిన మార్కెట్లు**

**రోజులో నష్టాల నుంచి కోలుకుని ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు**

**ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి వచ్చిన సూచీలు**

**ఎఫ్ఎంసీజీ, మెటల్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి**

**ముడి చమురు ధరల పెరుగుదలతో క్షీణించిన రూపాయి విలువ**



దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్‌ను స్వల్ప లాభాలతో ముగించాయి. రోజంతా తీవ్ర ఒడిదొడుకులకు లోనైన సూచీలు, చివరి గంటలో ఐటీ షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో నష్టాల నుంచి బయటపడి ఫ్లాట్‌గా ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, మెటల్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఉన్నప్పటికీ, ఐటీ రంగం మార్కెట్లను నిలబెట్టింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 47.01 పాయింట్లు లాభపడి 77,616.40 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 4.10 పాయింట్లు మాత్రమే పెరిగి 24,211 వద్ద నిలిచింది. రోజు మధ్యలో సూచీలు నష్టాల్లోకి జారుకున్నప్పటికీ, చివరి సెషన్‌లో పుంజుకోవడం గమనార్హం. ఈరోజు ట్రేడింగ్‌లో ఐటీ రంగం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా వంటి అగ్రశ్రేణి ఐటీ కంపెనీల షేర్లు నిఫ్టీలో టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. దీంతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ మిగిలిన రంగాల కంటే మెరుగైన పనితీరు కనబరిచింది. దీనికి విరుద్ధంగా నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ మెటల్ సూచీలు అమ్మకాల ఒత్తిడితో నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్‌లోనూ సానుకూల వాతావరణం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.01 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.03 శాతం స్వల్ప లాభాలతో ముగిశాయి.

**భారీగా క్షీణించిన రూపాయి విలువ**

ఇదిలా ఉంటే.. కరెన్సీ మార్కెట్‌లో రూపాయి విలువ భారీగా క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు 4 శాతానికి పైగా పెరగడంతో భారత్ దిగుమతుల బిల్లుపై ఆందోళనలు పెరిగాయి. ఫలితంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.26 శాతం బలహీనపడి 95.60 వద్ద ట్రేడ్ అయింది. సమీప భవిష్యత్తులో రూపాయి 95.20--96.00 శ్రేణిలో కదలాడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సినిమా న్యూస్

## నాని 'ది ప్యారడైజ్' మరో కొత్త తేదీ ప్రకటిస్తారా!



నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా -ది ప్యారడైజ్- విడుదల తేదీపై సినీ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన గుసగుస వినిపిస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా విడుదల ఆలస్యాలు ఫ్యాన్స్ లో అసహనాన్ని పెంచుతున్నాయి. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించినా.. ఆ తర్వాత మేకర్స్ అధికారికంగా ఆగస్టు 21ని కొత్త రిలీజ్ డేట్‌గా ప్రకటించారు. అయితే తాజా సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఆగస్టు రేస్ నుండి తప్పుకుని సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు ఇండస్ట్రీ సర్కిల్స్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక సినిమా వాయిదా పడటానికి ప్రధాన కారణం షూటింగ్ ఇంకా పూర్తి కాకపోవడమేనని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రికార్డు స్థాయిలో దాదాపు 140 పనిదినాల చిత్రీకరణను పూర్తి చేసుకున్నా విజువల్స్ పరంగా రాజీ పడకూడదనే ఉద్దేశంతో శ్రీకాంత్ ఓదెల చాలా నిశితంగా వర్క్ చేస్తున్నారు. ఇంకా భారీ భాగం షూటింగ్ బ్యాలెన్స్ ఉండటంతో.. అనుకున్న సమయానికి సినిమాను సిద్ధం చేయడం కోసం చిత్ర యూనిట్ రాత్రి పగలు అనకుండా నైట్ షూట్స్, మల్టిపుల్ యూనిట్స్‌తో కఠినమైన షెడ్యూల్స్ పాటిస్తోంది. సినిమా ఔట్‌పుట్ అద్భుతంగా రావడం కోసం హీరో నాని కూడా తన శ్రమను రెట్టింపు చేశారు. ఈ సినిమా కోసం భారీ బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్‌తో పాటు.. రెండు జడల హెయిర్ స్టైల్.. పొడవాటి గెడ్డంతో ఊరమాస్ లుక్‌లోకి మారిన నాని.. సినిమాను త్వరగా పూర్తి చేయడానికి డబుల్ షిఫ్టులు కూడా చేస్తున్నట్లు సమాచారం. సమాజంలో అణచివేతకు గురైన ఒక గిరిజన తెగ లేదా నిరుపేదల తరపున పోరాడే ఒక పవర్‌ఫుల్ లీడర్ పాత్రలో నాని నటిస్తుండటంతో యాక్షన్ ఎపిసోడ్స్ కోసం అతడు ఎంతో శ్రమిస్తున్నారు. ఇదే సమయంలో బాక్సాఫీస్ వద్ద ఎదురైన ఒక కొత్త పరిణామం కూడా ఈ సినిమా వాయిదా రూమర్లకు బలాన్ని చేకూరుస్తోంది. మాస్ మహారాజా రవితేజ- శివ నిర్వాణ కాంబినేషన్‌లో వస్తున్న ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా -ఇరుముడి- విడుదల తేదీని మేకర్స్ ఇటీవల అధికారికంగా ఆగస్టు 21గా ప్రకటించారు. నాని సినిమా ఆల్రెడీ అనౌన్స్ చేసిన డేట్‌కే రవితేజ సినిమా కూడా రావడంతో బాక్సాఫీస్ క్లాష్ తప్పదని భావించారు. కానీ -ది ప్యారడైజ్- ప్రొడక్షన్ పనులు ఆలస్యం అవుతుండటంతోనే రవితేజ టీమ్ ఆ డేట్‌ను లాక్ చేసుకుందని.. నాని సినిమా సెప్టెంబర్‌కు వెళ్లడం దాదాపు ఖాయమైందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫహాద్ తెలుగు డెబ్యూ టీజర్ ఎలా ఉందంటే.. మ్యూజికల్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన మొదటి సింగిల్ -ఆయా షేర్- మాస్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ భారీ పాన్-ఇండియా చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు -శికాంజా మాలి- అనే అత్యంత ప్రమాదకరమైన విలన్ పాత్రలో నటిస్తుండగా.. సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి.. టాలీవుడ్‌కు పరిచయమవు తున్న రాఘవ్ జుయల్ కీలక పాత్రలు పోషిస్తు న్నారు. మేకర్స్ నుండి రిలీజ్ వాయిదాపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రిలీజ్ తేదీ విషయంలో డైల మా ఉన్నా.. నాని మార్క్ పర్ఫెక్షన్ కోసం ఫ్యాన్స్ మరి కొంత కాల ం వేచి చూ డాల్సి ఉంటుంది.

## అఖిల్ 'లెనిన్'ను మెచ్చుకున్న చిరంజీవి.. నాగార్జున రిప్లై ఇదే!

### అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంపై మెగాస్టార్ ప్రశంసల వర్షం

### త్వరలోనే సినిమా చూస్తానని, చిత్ర విజయంపై ఆనందం వ్యక్తం

### చిరంజీవి ట్వీట్‌కు స్పందించి ధన్యవాదాలు తెలిపిన నాగార్జున

### తప్పకుండా మీకు ఈ సినిమా నచ్చుతుందని నాగ్ రిప్లై

### ఇద్దరు అగ్ర హీరోల సంభాషణ సోషల్ మీడియాలో వైరల్

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అఖిల్ నటనకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని, ముఖ్యంగా అఖిల్‌ను అభినందిస్తూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇండస్ట్రీలో ఆసక్తిని రేకెత్తించింది. 'లెనిన్' చిత్రం గురించి అద్భుతమైన విషయాలు వింటున్నానని, సినిమా ఇంకా చూడనప్పటికీ అందరి నుంచి వస్తున్న ప్రశంసలు చూసి చాలా సంతోషంగా ఉందని చిరంజీవి తన పోస్టులో పేర్కొన్నారు. అఖిల్ నటనకు దక్కుతున్న ఆదరణ చూసి చాలా ఆనందంగా ఉందని, అతడు త నకు మరో కొడుకు లాంటివాడని పేర్కొన్నారు. అలాగే నాగార్జునకు, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. త్వరలోనే 'లెనిన్' సినిమా చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చిరు తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. చిరంజీవి ట్వీట్‌పై కింగ్ నాగార్జున వెంటనే స్పందించారు. ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ రిప్లై ఇచ్చారు.

"చిరంజీవి గారూ, అఖిల్ పట్ల మీకున్న ఆప్యాయత, 'లెనిన్' కోసం మీరు తెలిపిన శు భాకాంక్షలు మా ఈ వేడుకను మరింత చిరస్మరణీ యంగా మార్చాయి. మీకు తప్పకుండా ఈ సినిమా నచ్చుతుంది. మీరు సినిమా చూశాక మీ అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తుం టాను" అని నాగార్జున పేర్కొన్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లోని ఇద్దరు అగ్ర హీరోల మధ్య జరిగిన ఈ స్నేహపూర్వక సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. 'లెనిన్' సినిమా విజయోత్సాహాన్ని మరింత పెంచింది.



## వరుణ్ 'కొరియన్ కనకరాజు' టీజర్..




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కొరియన్ కనకరాజు టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై హైప్ మరింత పెరిగింది. దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న ఆ హారర్ కామెడీ మూవీలో ఎంటర్టైన్మెంట్, థ్రిల్, యాక్షన్ ను కొత్త తరహాలో చూపించే ప్రయత్నం చేసినట్లు టీజర్ ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ముఖ్యంగా రాయలసీమ నుంచి కొరియా వరకు సాగే స్టోరీ లైన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. టీజర్ ప్రారంభం నుంచే కొత్తదనాన్ని చూపించే ప్రయత్నం కనిపిస్తుంది. ఒకవైపు సాధారణ రాయలసీమ యువకుడిలా కనిపించే కనకరాజు.. మరోవైపు స్టైలిష్ కొరియన్ మాఫియా బాస్ గా వరుణ్ తేజ్ కనిపించడం కథపై క్యూరియాసిటీని పెంచుతోంది. ఆ రెండు భిన్నమైన షేడ్స్ ను ఎలా కలిపారన్న అంశాన్ని మాత్రం మేకర్స్ పూర్తిగా బయటపెట్టకుండా సస్పెన్స్ కంటిన్యూ చేశారు. వరుణ్ తేజ్ లుక్ టీజర్ లో మెయిన్ అట్రాక్షన్ గా నిలిచింది. రాయలసీమ యువకుడి పాత్రలో చాలా న్యాచురల్ గా కనిపించడంతో పాటు, కొరియన్ అవతార్ లో స్టైలిష్ గా, ఇంటెన్స్ గా కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. రెండు విభిన్న పాత్రల్లో కూడా ఆయన చూపించిన బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాపై అంచనాలను పెంచేలా ఉన్నాయి. టీజర్ లో మరో స్పెషాలిటీ కామెడీ. ముఖ్యంగా వరుణ్ తేజ్, సత్య మధ్య వచ్చే సన్నివేశాలు ఫుల్ గా ఎంటర్టైన్మెంట్ ను పంచేలా కనిపిస్తున్నాయి. హారర్ కామెడీకి అవసరమైన ఫన్నీ ఎలిమెంట్స్ ను దర్శకుడు ఈక్వల్ గా మిక్స్ చేసినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భయం, నవ్వు రెండింటినీ ఒకేసారి అందించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. టెక్నికల్ గా కూడా టీజర్ మంచి రెస్పాన్స్ సంపాదిస్తోంది. కొరియా లొకేషన్లను చూపించిన తీరు, ప్రతి ఫ్రేమ్ ను గ్రాండ్ గా చూపించిన సినిమాటోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజువల్స్ కు తగ్గట్టుగా సంగీత దర్శకుడు ఎస్. తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టీజర్ కు మరింత బలం చేకూర్చింది. కొన్ని సన్నివేశాల్లో బీజీఎం థ్రిల్ ను పెంచగా, మరికొన్ని చోట్ల ఎంటర్టైన్మెంట్ కు తగ్గట్టుగా సాగింది. హీరోయిన్ గా రితికా నాయక్ నటిస్తున్న ఆ చిత్రాన్ని ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్, యూవీ క్రియేషన్స్, టీ-సిరీస్ సౌత్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ టీజర్ లో క్లియర్ గా కనిపిస్తున్నాయి. విజువల్ క్వాలిటీ, మేకింగ్ స్టాండర్డ్ సినిమాపై మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. ఫహాద్ తెలుగు డెబ్యూ టీజర్ ఎలా ఉందంటే.. ఇప్పుడు కొరియన్ కనకరాజు మూవీ టీజర్ కేవలం కథను పరిచయం చేయడానికే పరిమితం కాకుండా, సినిమాలో ఉండబోయే ఎంటర్టైన్మెంట్ కు చిన్న ఉదాహరణగా చూపించినట్లు అనిపిస్తోంది. ఇండో- కొరియన్ బ్యాక్ డ్రాప్, వరుణ్ తేజ్ డ్యూయల్ షేడ్స్, హారర్ కామెడీ టచ్, స్టైలిష్ విజువల్స్ కలిసి ఆ చిత్రాన్ని ఆసక్తికరంగా మార్చాయి. టీజర్ కు వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ తో ఆగస్టు 7న విడుదల కానున్న ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ ను అందుకుంటుందన్న ఆసక్తి ఇప్పుడు సినీ ప్రియుల్లో నెలకొంది.

## యష్ 'టాక్సిక్'.. ఇదే లాస్ట్ వరకు కంటిన్యూ చేస్తే..

సినిమా విడుదలకు ముందు ప్రేక్షకుల్లో ఎంత ఆసక్తిని కలిగించగలిగితే.. బాక్సాఫీస్ వద్ద అంత భారీ ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతం రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న టాక్సిక్ విషయంలో కూడా ఇదే చర్చ జరుగుతోంది. ఒక్కో ప్రమోషనల్ కంటెంట్ తో సినిమాపై అంచనాలను పెంచుతున్న మేకర్స్.. ఇదే స్పీడ్ సినిమా రిలీజ్ వరకు కొనసాగిస్తే తొలి రోజు వసూళ్లు మరో స్థాయికి చేరుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ ను కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. యష్ హీరోగా నటించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఆ సినిమా వచ్చే ఏడాది ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్లు సినిమాపై మంచి ఆసక్తిని తీసుకొచ్చాయి. తాజాగా విడుదల చేసిన లేడీస్ అండ్ లేడీస్ ప్రమోషనల్ వీడియోతో ఆ హైప్ మరింత పెరిగింది. ఇందులో కథలోని ఫిమేల్ రోల్స్ ను పవర్ ఫుల్ గా పరిచయం చేయడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. యాక్షన్ మాత్రమే కాకుండా కథలో స్ట్రాంగ్ ఎమోషన్స్, మిస్టరీ ఉండబోతున్నాయని చెప్పకనే చెప్పారు. అదే జోరులో విడుదల చేసిన తొలి పాట తబాహి కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. యష్, కియారా అద్వానీ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ, సాంగ్ షూటింగ్, విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తక్కువ సమయంలోనే ఆ సాంగ్ కు భారీ వ్యూస్ రావడం సినిమాపై ఉన్న ఆసక్తికి ఎగ్జాంపుల్ గా నిలిచింది. ముఖ్యంగా యాక్షన్ ఇమేజ్ ఉన్న సినిమాకు రొమాంటిక్ యాంగిల్ ను యాడ్ చేయడం ప్రేక్షకుల్లో కొత్త ఆసక్తిని పెంచింది. ప్రస్తుతం టాక్సిక్ మూవీ ప్రమోషన్స్ ను గమనిస్తే.. ప్రతి కంటెంట్ ఒక కొత్త యాంగిల్ ను పరిచయం చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఒకసారి యాక్షన్, మరోసారి ఫిమేల్ లీడ్ రోల్స్, ఇంకోసారి రొమాంటిక్ ట్రాక్.. ఇలా వేరియేషన్స్ ను చూపిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతున్నారు. ఇదే ప్లాన్ ను విడుదల వరకు కొనసాగించగలిగితే సినిమా చుట్టూ హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రాలకు తొలి రోజు వసూళ్లు అత్యంత కీలకం. ముఖ్యంగా సౌత్ తోపాటు నార్త్ లో కూడా మంచి ఓపెనింగ్స్ రావాలంటే విడుదలకు ముందు స్ట్రాంగ్ ప్రమోషన్స్ కంపల్సరీ. ఆ విషయంలో టాక్సిక్ టీమ్ ఇప్పటివరకు సరైన దిశలోనే అడుగులు వేస్తోందనే అభిప్రాయం వినిపిస్తోంది. ఇక ఇదే ప్రమోషనల్ జోష్ ను చివరి వరకు కొనసాగించి, ప్రేక్షకుల్లో ఆసక్తిని నిలబెట్టగలిగితే.. యష్ టాక్సిక్ బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ నమోదు చేసే అవకాశాలు ఫుల్ గా కనిపిస్తున్నాయి.



Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662